జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 01-10-2025 పేజీలు : 7

సిరిసిల్ల : తీర్కొపూలతో రాజన్న సిరిసిల్ల జిల్లా మురిసి పోయింది.. పోయిరావమ్మా... గౌరమ్మా... మళ్లీ రావమ్మా.. బతుకమ్మా.. అంటూ మహిళలు బతుకమ్మలను సాగనంపారు. మంగళవారం సద్దుల సంబురంతో తొమ్మిదిరోజుల పాటు వైభవంగా జరిగిన పూల పండుగ మురిసిపోయింది. అందాల బతు కమ్మ సొగసు చూసి ఆడపడు చులు పులకరించి పోయా రు. గునుగు, తంగేడు, పట్టుకుచ్చులు, గడ్డిపూల తో పాటు తీరొక్క పూల తో తెలంగాణ సంస్కృతి, వైభవానికి నిలువెత్తు నిదర్శనం గా బతుకమ్మ పూలతో పుడమి తల్లికి పుష్పార్చన చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ చుట్టూ భక్తి, ఆనందోత్సాహాలతో పల్లె, పట్టణ కూడళ్లలో మధురంగా వినిపించిన పాటలు ఆటకు మహి ళలు, యువతులు, చిన్నారులు, చప్ప ట్లతో జతకలిసి అడుగులు వేశారు. కులాలకతీతంగా ఇచ్చి పుచ్చుకున్న వాయినాలు ఆత్మీయతకు దర్పణం పట్టాయి. ఎంగిలి పూల బతుకమ్మ నుంచి మొదలైన సంబరాలను తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమైన సద్దుల బతు కమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటిలో పసుపు పారబోసినట్లు తంగేడు, బంతి పూలు, ఏ దిక్కున చూసినా పలకరింపులుగా కట్ల పూలు, గుమ్మంలోంచి తొంగి చూసిన గునుగులు, మందారాలు పరిమళించాయి. బతుకమ్మ ఘాట్ వద్ద మానేరు వాగు నీటిలో బతుకమ్మను నిమజ్జనం చేశారు.క

# వెళ్లిరా గౌరమ్మ..
# మళ్లీరా గౌరమ్మ..

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడకలు



## పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉంది

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- స్థానిక సంస్థల ఎన్నికల పై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్–30: పెద్దపల్లి జిల్లాలో స్థానిక సంస్థలు (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జడ్పిటిసి) ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

మిగతా 2లో...

## ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్ట్



5

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 30:(ప్రజా జ్యోతి):**
తంగళ్ళపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు వైభవంగా జరుపుకున్నారు.ఎంగిలిపూల నుంచి మొదలైనబతుకమ్మసంబరాలు సద్దుల బతుకమ్మతో ముగిసాయి.బతుకమ్మ పండుగ కోసం గ్రామాల్లో స్థానిక నాయకులు,అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.తీరొక్క రంగుల తో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతోచెరువుల్లో,బతుకమ్మతెప్పలలో నిమజ్జనం చేశారు.వాడ,వాడల బతుకమ్మలను పెట్టి మహిళలు కోలాటాలు,ఆట,పాటలతో బతుకమ్మ ఆడారు. తంగేడు,గునుగు,పట్టు కుచ్చులు,బంతిపూలతో పాటు వివిధ రకాల ప్రకృతి పూల తో పేర్చినబతుకమ్మలో గౌరమ్మను ఉంచి భక్తి,శ్రద్ధలతో మహిళలు ఆధ్యాత్మికతను చాటారు. సంప్రదాయంలో భాగంగా మహిళలు తమ వెంట తెచ్చుకున్న పిండి,పదార్థాలను ఒకరికొకరు ఇచ్చుకొని వాయినాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశం



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి :**
జగిత్యాల భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం రోజున జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశంలో పాల్గొని అభ్యర్థుల ఎంపిక ఎన్నికల నిర్వహణ గురించి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు, జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జేపిఎల్ క్రికెట్ లీగ్ గ్రాండ్ ఫైనల్ కు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఆహ్వానం

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 30,ప్రజాజ్యోతి:**
జగిత్యాల టౌన్ లో మినీ స్టేడియంలో బుధవారం రోజున జరిగే జేపిఎల్ క్రికెట్ లీగ్ గ్రాండ్ ఫైనల్ ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు హఫీజ్, యాకూబ్ సోనీతో పాటు మైనార్టీ నాయకుడు సుల్తాన్ ఉద్దీన్ అహ్మద్ స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఫైనల్ క్రికెట్ పోటీలకు ఆహ్వానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందిస్తాయి అని అన్నారు ఎమ్మెల్యే.యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యం గా యువత నో డ్రగ్స్ అని నినాదం తో యువత క్రీడా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు . క్రీడలు సమాజానికి ఐక్యతను తీసుకువస్తాయి అని తెలిపారు.



# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉంది


**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

## స్థానిక సంస్థల ఎన్నికల పై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్-30:** పెద్దపల్లి జిల్లాలో స్థానిక సంస్థలు (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జడ్పిటిసి) ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎంపిటిసి జడ్పిటిసి స్థానిక సంస్థలను రెండు విడతలలో మరియు గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని , అదే ప్రకారం పెద్దపల్లి జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 మండలాల్లో 263 గ్రామ పంచాయతీలు, 2432 వార్డులు, జిల్లా వ్యాప్తంగా 2432 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 273 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేశారని తెలిపారు.ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 198728, మహిళలు 205439, ఇతరులు 14 మంది కలిపి మొత్తం 404181 మందికి ఓటు ఇవ్వడానికి అవకాశం ఉందని, ప్రతి విడతలో మండల వారీగా గ్రూప్ పంచాయతీ, ఎంపిటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలకు సరిపడా ఏర్పాట్లు, ఇంచార్జి నియామకాలు, బ్యాలట్ బాక్సులు, పోలింగ్ బూత్‌లు, పార్టీ ప్రతినిధులతో సంప్రదింపులు, షెడ్యూల్ వివరాల అనుసరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అన్ని పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో పాటు స్థానిక నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం సన్నద్ధంగా ఉందని అన్నారు.పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందిస్తామని తెలిపారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకుంటున్నట్లు అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అనంతరం పాత్రికేయులకు ఉన్న వివిధ సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశములో నరేందర్, సీఈఓ జడ్పీ మరియు వీర బుచ్చయ్య, %జూా% పాల్గొన్నారు.

# మున్నూరు కాపు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బొంగురాల రాజేష్ నియామకం



**జగిత్యాల, సెప్టెంబర్30,ప్రజాజ్యోతి:**
జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం తెలంగాణ మున్నూరు కాపు యువత ఆధ్వర్యంలో మున్నూరు కాపు యువత జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొగిలి సతీష్ అధ్యక్షతన జగిత్యాల జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా ధర్మపురికి పట్టణానికి చెందిన సీనియర్ విలేకరి బొంగురాల రాజేష్ ని మున్నూరు కాపు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పటేల్ మున్నూరు కాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి. రాజేష్ తో పాటు మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శులుగా సాట్లపల్లి శ్రీధర్ పటేల్ గరుబ్, గుర్రం సమ్మయ్య పటేల్ , మున్నూరు కాపు యువత జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి పవన్ పటేల్ , జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మున్నూరు కాపు యువత మండల అధ్యక్షుడిగా సుంకం ప్రశాంత్ పటేల్ ని, బుగ్గారం పట్టణ మున్నూరు కాపు యువత అధ్యక్షులుగా భారతం గంగాధర్ పటేల్ తదితర గ్రామ శాఖ కమిటీలను ఈ సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వన్నమల ప్రవీణ్ కుమార్ పటేల్ మున్నూరు కాపు యువత సంఘం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ చింతపండు మహేందర్ పటేల్ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మిడిశెట్టి మోహన్ పటేల్ మున్నూరు కాపు యువత జిల్లా ఉపాధ్యక్షులు పూదరి రమేష్ పటేల్, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి సోమేశెట్టి రమేష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.
అనంతరం ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నీ సందర్శించి ఆ భగవంతుని యొక్క ఆశీస్సులు తీసుకున్నారు.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-స్థానిక సంస్థల ఎన్నికల**

**నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 30:**
పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో మొదటి విడతలో 7 మండలాలు, రెండవ విడుదల ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగలు ఉండేలా చూడాలని అన్నారు .ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టీ మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పౌలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూమ్, నామినేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మేర పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచి ఎస్.ఎఫ్.టి పని చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ %డ% పీజి కళాశాల, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే తనిఖీలు చేపట్టే ఫీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులతో సమయంతో ఎన్నికల జరిగింది అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎసిపి రమేష్, కృష్ణ రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ లో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు



**కొడిమ్యాల,సెప్టెంబర్ 30,(ప్రజాజ్యోతి):**
తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ (టీసీఎస్ఎస్) ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు సంబవాంగ్ పార్క్ లో అట్టహాసంగా నిర్వహించారు. ప్రత్యేక బతుకమ్మ సాంప్రదాయ పాటలతో చిన్నాపెద్ద తేడా లేకుండా అందరు ఆటపాటలతో ఎంతో హుషారుగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ శ్రీ కృష్ణ మందిరం (ఇస్కాన్) సింగపూర్, వైఎస్వీఎస్ఆర్ కృష్ణ (పాస్పోర్ట్ అటాచ్, ఇండియన్ హై కమిషన్, సింగపూర్), టీసీఎస్ఎస్ సొసైటీ అధ్యక్షుడు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బొందుగుల రాము, ఉపాధ్యక్షుడు జూలూరి సంతోష్ కుమార్, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించగా, సంబరాల్లో సింగపూర్ స్థానికులతో పాటు ఎంతో మంది అతిథులు, ఎన్నారైలు సుమారు 2500 నుంచి 3000 వరకు పాల్గొని బతుకమ్మ ఆడారు.టీసిఎస్ఎస్ సొసైటీ అధ్యక్షుడు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల, కోశాధికారి నంగునూరి వెంకట రమణ, సొసైటీ ఉపాధ్యక్షుడు బసిక ప్రశాంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్త నల్ల, జూలూరి సంతోష్ కుమార్ ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొడ్ల రోజా రమణి, నడికట్ల భాస్కర్, శశిధర్ రెడ్డి, రవి కృష్ణ విజాపూర్, సంతోష్ వర్మ మాదారపు, కార్యవర్గ సభ్యులు శివ ప్రసాద్ ఆవుల, పెరుకు శివ రామ్ ప్రసాద్, రవి చైతన్య మైసా, భాస్కర్ రావు పులిగిల్ల, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, మణికంఠ రెడ్డి, రావుల సుగుణాకర్ రెడ్డి, చల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 30:** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి ముత్యాల రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో సిద్దిపేట జిల్లా కొండపాక మండలం శిరసానగండ్ల గ్రామానికి చెందిన ఎం. రాజశేఖర్ 447.5 మార్కులు, 683 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి గా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత మంగళవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా ఉపాధి కల్పనాధికారి గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# మాడల్ కోడ్ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుంది

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 30:** మాడల్ కోడ్ పంచాయితీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రోజున జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు మాడల్ కోడ్ అమలులో ఉంటుందని, ఫేజ్-2 , ఫేజ్-3 లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయని, ఫేజ్ -1 లో ఎన్నికలు జరగవని, అభ్యర్థులు ఏమైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే సంబంధిత ఆర్డీవోల దగ్గర అనుమతి పొందాలని, ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయిలో ఎం.పీ.డీ.వో.లను, జిల్లాస్థాయిలో జడ్పీ.సీ.ఈ.ఓ, డి.పి.ఓ.లను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జె.డ్పి సీ.ఈ.ఓ. నరేందర్, డి.పి.ఓ. వీర బుచ్చయ్య, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.

# అన్నార్థుల సేవకు మై వేములవాడ ట్రస్ట్ దాసోహం

**వేములవాడ, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్టుఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన సేవలు 1621 రోజులకు చేరుకున్నాయి. మంగళవారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు ట్రస్ట్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు, కోడళ్లు, ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారనితెలిపారు. అన్నదానంకు సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు, పసుల శ్రీనివాస్ సగ్గు రాహుల్, దురిశేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల రక్షణకే షీ టీంలు
### మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీలత




**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 30,ప్రజాజ్యోతి:** మహిళల రక్షణకోసం షీ టీంలు పనిచేస్తున్నాయని కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీలత అన్నారు. మంగళవారం స్థానిక ఆదర్శనగర్ లో బతుకమ్మ ఆడుతున్న మహిళలకు వారి భద్రత, ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్ పై సీఐ శ్రీలత అవగాహన కల్పించారు,మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మహిళల రక్షణ కోసం నిత్యం బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా నిఘా ఉంటుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 8712670753 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు
### ౹చందుర్తి ఎస్సై జె రమేష్

**వేములవాడ, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):** చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మట్టెల తిరుపతి అదృశ్యం అయిన సంఘటన చోటు చేసుకుంది. బతుకమ్మ చూడడానికిసోమవారం వెళ్లి, మళ్లీ ఇంటికి తిరిగి రాలేదని, చుట్టుపక్కల వెతికినా కూడా ఆచూకీ లభించలేదని, తల్లి మట్టెల భాగ్యవ్వ దరఖాస్తు ఇవ్వగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్సై జె రమేష్ఒక ప్రకటనలో తెలిపారు.




## సంజీవని హాస్పిటల్ ల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు
### సిబ్బంది ఆటపాటలతో సందడి.

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి):** సద్దుల బతుకమ్మ ఉత్సవాలు సజావుగా మంగళవారం రోజున బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) అంగ రంగ వైభవంగా సిరిసిల్ల పట్టణ కేంద్రం లో శ్రీ సంజీవని హాస్పిటల్ లో జరుపుకున్నారు. రంగురంగుల పూలను తీసుకువచ్చి పెద్ద బతుకమ్మ ఆకట్టుకునే విధంగా బతుకమ్మలు తయారు చేశారు. గునుకు పువ్వు, తంగేడు పువ్వు, చామంతి, బంతి రకరకాల పూలతో పేర్చి మహిళలు బతుకమ్మ ఆటలు ఆడుతూ పాడుతూ నృత్యం చేస్తూ చేశారు. సాయంత్రము హాస్పిటల్ ముందర బతుకమ్మలను పెట్టి ఆట పాటలతో అంగరంగ వైభవం గా నిర్వహించారు. మహిళలు ఒకరిని ఒకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గా శరన్నవరాత్రి మాత ఉత్సవా ల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు




**ముస్తాబాద్ సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి ):** బస్టాండ్ లో ఉన్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రధాన వీధుల మీదుగా నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు గ్రామ సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో అభివృద్ధి చెందాలని అమ్మవారి కృప కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని సర్వేజనా సుఖినోభవంతు అంటూ భవాని నామ సంకీర్తనలతో గ్రామం మొత్తం తిరగడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు అన్నమేని బుదయ ఉపాధ్యక్షులు తోట ధర్మేందర్ భజన మండలి భక్తులు పాక అంజయ్య సిరిపురం విట్టల్ పెంటం సత్యనారాయణ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి
### రామగుండం అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 30:** పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న నలుగురు పోలీసు అధికారులు, కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.నేడు పదవీ విరమణ పొందిన ఆర్ శ్రీహరి ఆర్ ఎస్ ఐ, బి భాస్కర్ ఏ ఎస్ ఐ, కె. రమేష్ ఏ ఆర్ ఎస్ ఐ, సిహెచ్. లక్ష్మయ్య హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంఘవిద్రవశక్తులతో పోరాడి యాంటి ఎక్స్మిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలకపాత్రను పోషించి విజయవంతంగా పదవి విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి అడ్మిన్ మాట్లాడుతూ...... గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్ , ఐ టీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేషం, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మలో యూట్యూబ్ స్టార్ల సందడి



**రామగిరి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** సద్దుల బతుకమ్మ వేడుకలతో రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామం ఆనందోత్సవాల మధ్య కళకళలాడింది. పూలతో సింగారించిన బతుకమ్మలను గ్రామ మహిళలు ఊరంతా ఊరేగిస్తూ పాటలు పాడి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన యూట్యూబ్ స్టార్లు సుమన్ గౌడ్, రవళి, ఎర్రన్నలు తమ ప్రత్యేకమైన కామిడి బిట్స్ తో ప్రేక్షకులను అలరించారు. వారి జోకులు, చమత్కార సంభాషణలు చూసి చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ కడుపుబ్బా నవ్వుకున్నారు. బతుకమ్మ పండుగకు యూట్యూబ్ స్టార్లు రావడంతో వేడుక మరింత వైభవంగా మారింది. వారిని దగ్గరగా చూసేందుకు గ్రామ యువత, పిల్లలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. తమ ఇష్టమైన యూట్యూబ్ ఆర్టిస్టులతో సెల్ఫీలు దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు. యూట్యూబ్ కామెడీ స్టార్ లు మా బతుకమ్మ సంబరాలు పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందనీ, బతుకమ్మ సంబరాల్లో నవ్వులు పంచడం నిజంగా మధురమైన అనుభవమాని గ్రామ ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## నీట్ పరీక్షల్లో మెరిసిన శ్రీ వర్షినిఅడవి

## శ్రీరాంపూర్ గ్రామంలో మెడికల్ లో ఫ్రీ సీట్ సాధించిన విద్యార్థిని



**ముత్తారం సెప్టెంబర్,30 (ప్రజా జ్యోతి):** మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గట్టు భూమయ్య, సునీత కూతురు శ్రీవర్షణి అనే విద్యార్థిని నీట్ పరీక్షలో 404 ర్యాంక్ సాధించి కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ఫ్రీ సీటును సాధించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. అడవి శ్రీరాంపూర్ గ్రామం నుంచి ఎంబీబీఎస్‌కు ఎంపికైన మొట్ట మొదటి విద్యార్థిని శ్రీవర్షిని మెడికల్ సీటు సాధించడం పట్ల, ఆమె తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీ వర్షిని తల్లిదండ్రులు గట్టు భూమయ్య వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తు పిల్లల్ని మంచి చదువులకు పంపించాలని ఉద్దేశంతో కష్టపడి ఉన్నత విద్య సాధించాలని తండ్రి గట్టు భూమయ్య పిల్లల్ని ఉత్సాహ పరిచేవాడు. నీటు పరీక్షలో మెడికల్ సీటు సంపాదించడంతో తల్లిదండ్రులు సంతోషంతో ఉన్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తోటి విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## రాజన్నను దర్శించుకున్న ఐఏఎస్ హనుమంతరావు

**వేములవాడ, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామినిమంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తితో పలికారు. అనంతరం, స్వామివారికి కలెక్టర్ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ ఈఓ ఎల్ రమాదేవి స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదాన్ని అందజేశారు వారి వెంట వేములవాడ మండల రెవెన్యూ అధికారి వి. విజయ ప్రకాశ్ రావు, ఆలయ ఎఈఓ జి. శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు నునుగొండ రాజేందర్,గొట్టంగిరి ఆలయ ఉద్యోగులు ఉన్నారు.



## ఎన్నికల నియమావళిని పగడ్బందీగా నిర్వహించాలి

### - పెద్దపల్లి డిసిపి కరుణాకర్

**రామగిరి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాల్సిందిగా, శాంతి భద్రతలపై జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. సెంటినరీకాలనీలోని సిఎన్‌సిఓఎ క్లబ్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తో కలిసి డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో పారదర్శకత, నిష్పక్షపాతతను కాపాడటం ముఖ్యమని, ప్రతి పోలీసు అధికారి నియమావళి ప్రకారం కచ్చితంగా నడవాలన్నారు. వాహనాలలో రూ.50,000 పైగా నగదు తీసుకెళ్ళకూడదని, ఏదైనా అధిక మొత్తాన్ని పట్టుకోవడమే కాక, అవసరమైతే ఐ.టి శాఖకు అప్పగిస్తామని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో మతం లేదా రాజకీయ పార్టీని కించపరచే సందేశాలు పంపరాదు, విద్వేషాలను సృష్టించే మెసేజులు గ్రూప్ అడ్మిన్‌తో పాటు చట్టపరంగా నిందితులపై చర్యలు తీసుకుంటారు. రోడ్లపై మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే, కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు చేయబడతారని, రౌడీయిజం, గుండాయిజం చేసేవారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తారని చెప్పారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కఠిన నిఘా కొనసాగుతున్నది, అసాంఘిక కార్యకలాపాల సమాచారం రహస్యంగా పోలీసులకు అందించవచ్చని, సమాచారదాత పేరును రహస్యంగా ఉంచుతామని డిసిపి కరుణాకర్ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఎన్నికలు సురక్షితంగా, సమర్థవంతంగా జరుగేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంథని సిఐ బి.రాజు, గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు, రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్, మంథని ఎస్సై రమేష్, ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్, కమాన్ పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్ట్

**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 30,ప్రజాజ్యోతి:** గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురిని కరీంనగర్ రూరల్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు, రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తీగలగుట్టపల్లి లోని రైల్వే స్టేషన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీ చేయగా వారి వద్ద నిషేధిత 20 గ్రాముల గంజాయి పట్టుబడింది, నిషేధిత గంజాయి తరలిస్తున్న నలిమెల వినోద్ (28),కొండ్ర ప్రశాంత్ (21),రొడ్డ సాయి అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు,



## యాదాద్రి కలెక్టర్ కురాజన్న

## ఆలయ ఉద్యోగుల సంఘం సత్కారం



**వేములవాడ, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిదర్శనానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు విచ్చేశారు. దర్శనం అనంతరం కలెక్టర్ ఎం హనుమంతరావుకురాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్వామివారి లడ్డు ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ యూనియన్ అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్, ఏఈఓ జి శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు వెల్ది సంతోష్, శ్రీకాంత్ ఆచార్యులు, జూనియర్ అసిస్టెంట్ అజయ్ పాల్గొన్నారు. వారి వెంట ఆలయ ఈవో ఎల్ రమాదేవి ఉన్నారు.

## నవదుర్గ ఫ్రెండ్స్‌దుర్గామాతకు ప్రత్యేక పూజలు



**వేములవాడ, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో భవానీ నగర్ లో శ్రీ నవదుర్గ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారి మండపం వద్ద మంగళవారం దుర్గాష్టమి సందర్భంగాప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికిఉదయం అభిషేకం, కుంకుమార్చన, పారాయణం, బోనాలు వివిధరకాల హారతులు సమర్పించారు. అమ్మవారి ప్రతిమపై దీపాలని పేర్చి ఆరాధించారు.

## సిరిసేడు లో మెగా వాలీబాల్ టోర్నమెంట్

### గ్రామీణ ప్రాంత యువతకి క్రీడాపోటీలు

**ఇల్లందకుంట,సెప్టెంబర్30 (ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు లో సిరిసేడు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దసరా సందర్భంగా మంగళవారం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నీ లో పాల్గొన్న 25 జట్లకు పోటీలు నిర్వహించగా హెరా హెరీ పోటీలో ఫైనల్ లో వీణవంక మండలంలోని చల్లూర్, పరకాల మండలంలోని గట్ల కనిపర్తి జట్టు తలపడగా చల్లూర్ జట్టు విజేతగా నిలిచింది. రన్నర్ గా గట్ల కనిపర్తి జట్టు నిలిచింది. నిర్వాహకులు రేనుకుంట్ల అంజి, రాం విష్ణు ఆధ్వర్యంలో మొదటి బహుమతి10వేల నగదు ని సహకార సంఘం వైస్ చైర్మన్ శఫిఖాన్ విన్నర్ జట్టు చల్లూర్ కు అందించారు.. రెండవ బహుమతి ఉప్పు దుర్గయ్య 5వేల నగదు రన్నర్ జట్టు గట్ల కనిపర్తి అందజేశారు.. క్రీడాకారులకు మాజీ సర్పంచ్ బుర్ర రమేష్ మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించారు. విజేతలకు జవ్వాజి శ్రీనివాస్ షీల్డ్ అందించారు... ఈ కార్యక్రమంలో జేకే, శేఖర్, సంతోష్, దేవేందర్,చిన్న రాయుడు, సంజీవ్,పెద్ద కుమారస్వామి, సురేష్,కాశీ,సాగర్,మధు క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు..



# జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

## రెండు, మూడో విడతలో పంచాయతీ ఎన్నికలు

### షెడ్యూల్ విడుదల

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో, గ్రామపంచాయతీ ఎన్నికలు రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హరిత ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం ఎంపీటీసీ 123 స్థానాలు ఉండగా, జడ్పీటీసీ 12 స్థానాలు ఉన్నాయని వెల్లడించారు. ఆయా ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థానాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. మొత్తం 260 జీపీలు, 2268 వార్డులు ఉన్నాయని వెల్లడించారు.మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు బోయినపల్లి 11 స్థానాలు, 60 పోలింగ్ కేంద్రాలు చందుర్తి 10 స్థానాలు, 54 పోలింగ్ కేంద్రాలు రుద్రంగి 5 స్థానాలు, 27 పోలింగ్ కేంద్రాలు వేములవాడ 6 స్థానాలు, 36 పోలింగ్ కేంద్రాలు

వేములవాడ రూరల్ 7 స్థానాలు, 40 పోలింగ్ కేంద్రాలు కోనరావుపేట 12 స్థానాలు, 70 పోలింగ్ కేంద్రాలు ఇల్లంతకుంట 14 స్థానాలు, 90 పోలింగ్ కేంద్రాలు మొత్తం 65 స్థానాలు, 377 వార్డులు పోలింగ్ కేంద్రాలురెండో విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు తంగళ్ళపల్లి 14 స్థానాలు, 77 పోలింగ్ కేంద్రాలు ఎల్లారెడ్డిపేట 13 స్థానాలు, 85 పోలింగ్ కేంద్రాలు వీర్నపల్లి 5 స్థానాలు, 26 పోలింగ్ కేంద్రాలు ముస్తాబాద్ 13 స్థానాలు, 75 పోలింగ్ కేంద్రాలు గంభీరావుపేట 13 స్థానాలు, 69 పోలింగ్ కేంద్రాలు

**మొత్తం 58 స్థానాలు, 332 వార్డులుపోలింగ్ కేంద్రాలు** :రెండో విడతలో నిర్వహించనున్న జీపీ స్థానాలు గంభీరావుపేట జీపీలు 22, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 202ముస్తాబాద్ జీపీలు 22, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 202తంగళ్ళపల్లి జీపీలు 30, వార్డులుపోలింగ్ కేంద్రాలు 252ఇల్లంతకుంట జీపీలు 35, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 294కొనరావుపేట జీపీలు 28, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 238**మొత్తం 137 జీపీలు, 1188 వార్డులు/ పోలింగ్ కేంద్రాలు**మూడో విడత లో నిర్వహించనున్న జీపీ స్థానాలువేములవాడ జీపీలు 11, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 104రుద్రంగి జీపీలు 10, వార్డులు పోలింగ్ కేంద్రాలు 86చందుర్తి జీపీలు 19, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 174వేములవాడ రూరల్ జీపీలు 17, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 146బోయినపల్లి జీపీలు 23, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 212వీర్నపల్లి జీపీలు 17, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 132ఎల్లారెడ్డిపేట జీపీలు 26, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 226మొత్తం 123 జీపీలు, 1080 వార్డులు/ పోలింగ్ కేంద్రాల

# చిప్పలపల్లి గ్రామంలో మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**- అనుమతి లేకుండా అమ్మితే కఠిన చర్యలు- స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్**

**ముస్తాబాద్ సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న నారాయణపురం చంద్రం తండ్రి లింగయ్య 44 సంవత్సరం అనునతను చిప్పలపల్లి గ్రామంలో ఇట్టి సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు అతని వద్ద నుండి 7520 రూపాయలు లిక్కర్, బీర్లు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశామని తెలిపారు, ఇటువంటి మద్యం లిక్కర్ అనుమతి లేకుండా ఎవరు అమ్మిన కఠిన చర్యలు తీసుకోబడినని స్థానిక ఎస్ఐ సిహెచ్ గణేష్ తెలిపారు.



# అందమైన బతుకమ్మలకు బహుమతులు



**ఇల్లందకుంట,సెప్టెంబర్30 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ కాగా తొరొక్క పూలతో రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మను పేర్చిన మహిళలకు బహుమతులు అందించారు.. ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు లోని మహిళలకు సద్దుల బతుకమ్మ కి అందంగా బతుకమ్మలు పేర్చిన మహిళలకు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేశారు. గ్రామంలో మహిళలు తెచ్చిన బతుకమ్మలని న్యాయ నిర్ణేతల సహకారంతో ఎంపిక చేసి ముగ్గురికి బహుమతులు అందించారు.. న్యాయ నిర్ణీతలుగా మంగళంపల్లి సంపత్, మురహరి శంకర్, కొక్కుల దేవేందర్, రేనుకుంట్ల సంపత్, రఫీ, రహమాన్ లు వ్యవహరించి మొదటి బహుమతి నక్క సువర్ణకి, రెండవ బహుమతి కంపేట రవళి, మూడవ బహుమతి కొక్కుల మాధవి కి గ్రామ ప్రజల సమక్షంలో బహుమతులుగా చీరలు అందించారు.. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రతి ఏటా గ్రామంలో అందంగా తీరక పువ్వులతో అలంకరించి బతుకమ్మలని పేర్చుకొని వచ్చేటువంటి మహిళలను ఉత్సాహపరచడం కోసం బహుమతి ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద పండుగ సద్దుల బతుకమ్మ దసరా పండగ అని మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ రోజు వారికి బహుమతులు అందించాలనేటువంటి సంకల్పంతో ప్రతి ఏటా గ్రామంలో యువకులు బతుకమ్మలకు బహుమతి ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. ఆడపడుచులకు గ్రామస్తులకు సద్దుల బతుకమ్మ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువతి యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన కల్లుపై గీతన్నల సంకల్పంకల్తీ చేయమని

## ఎల్లమ్మ తల్లి ముందు ప్రమాణం



**వేములవాడ, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):** వేములవాడ గ్రామీణ మండలం ఫాజుల్‌నగర్ గ్రామానికి చెందిన గౌడ గీతాకార్మికులు మంగళవారం ప్రత్యేక ఆచార కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ జీవనాధారమైన కల్లులో నీళ్లు పోసి కల్తీ చేయకూడదు, పాసి కల్లు ఇవ్వకూడదు అనే సంకల్పంతో, ఎల్లమ్మ తల్లి సాక్షిగా పసుపు చేతిలో పట్టుకొని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన కల్లు తాగి ఆరోగ్యంగా ఉండేందుకు ఈ ప్రమాణ స్వీకారం చేస్తున్నాం" అని వెల్లడించారు. ఈ ప్రమాణ స్వీకారం అనేకమంది గౌడ కులస్థులకు ఆదర్శంగా నిలుస్తోందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు దుర్గపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మంద శ్రీనివాస్ తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రుద్రంగి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటన

**- శ్రీ దేవీ అమ్మవారికిప్రత్యేక పూజలు**



**వేములవాడ, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలో పర్యటించారు.మండల కేంద్రంలో శరన్నవరాత్రుల సందర్భంగా పలు దుర్గ దేవి అమ్మవారి మండపాలను సందర్శించి, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, గ్రామస్తులతో కాసేపు ముచ్చటించారు.

# కల్వచర్లలో బతుకమ్మ లక్కీడ్రా సందడి

**రామగిరి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** సద్దుల బతుకమ్మ సందర్భంగా కల్వచర్లలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో, శ్రీ సాయి జ్యువెలర్స్ గోదావరిఖని సహకారంతో ప్రత్యేక లక్కీ డ్రా కార్యక్రమం జరిగింది. ప్రతి మహిళకు కూపన్లు అందజేసి, మొదటి బహుమతిగా ఒక గ్రాము బంగారు దుర్గామాత ప్రతిమ, రెండవ బహుమతిగా అర గ్రాము బంగారు దుర్గామాత ప్రతిమ, మూడవ బహుమతిగా ఒక తులం వెండి బతుకమ్మను ఏర్పాటు చేశారు. విజేతలను దసరా రోజున లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నారు. క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మహిళలు పండుగలకు జీవం పోస్తారని పేర్కొనగా, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి బతుకమ్మ తెలంగాణ సాంప్రదాయాలకు అద్దమని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి


**-కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ రూరల్,సెప్టెంబర్ 30,ప్రజాజ్యోతి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు.మంగళవారం కరీంనగర్ రూరల్ మండలంలోని చేగుర్తి,చామనపల్లి,బహదూర్ ఖాన్ పేట గ్రామాల్లో వెలిచాల రాజేందర్ రావ్ విస్తృతంగా పర్యటించారు.కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై వారికి రాజేందర్రావు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎంపిటిసిలుగా ఎంపీపీలుగా జెడ్పిటిసిలుగా గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులంతా అహర్నిశలు పాటుపడాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు



కార్యకర్తలు ఎక్కడా కూడా నిర్లక్ష్యంగా ఉండవద్దని పకడ్బందీగా పార్టీ అభ్యర్థుల విజయానికి కష్టపడి కృషి చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్నాయకులుమాజీప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,తదితరుల పాల్గొన్నారు.

# బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):** కరీంనగర్ వాస్తవ్యురాలు అనంతోజు పద్మ శ్రీ రచించిన బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్నిమంగళవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ జానపదుల హృదయ స్పందనను పాటల రూపంలో రచించి 'బతుకమ్మ పాటల పల్లకి' పుస్తకాన్ని వెలువరించిన కవియిత్రి అనంతోజు పద్మశ్రీ అభినందనీయురాలన్నారు.. తెలంగాణ ప్రాంతీయ సంస్కృతిని పద్మశ్రీ అద్భుతంగా అక్షరబద్ధం చేశారని, తెలంగాణ సంప్రదాయాలకు పట్టం కట్టే ఇటువంటి మరిన్ని రచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి కుటుంబ సభ్యులు జూపాక మల్లేశం, శాలిని, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఘనంగా పెద్ద బతుకమ్మ వేడుకలు

**సిరిసిల్ల శాంతినగర్ రెండో వార్డులో కొత్త రూపంలో వెలిసిన గౌరమ్మ**

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):** బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులు ఘనంగా పూజలు చేసి చివరి రోజున పెద్ద బతుకమ్మను పేర్చి గంగమ్మ ఒడికి చేరనున్నాయి, బతుకమ్మ ఒక పువ్వుల పండుగ. ఇది ప్రకృతిని ఆరాధించే పండుగ, తెలంగాణ సంస్కృతికి ప్రతీక. ఈ పండుగలో మహిళలు వివిధ రకాల పువ్వులను అందంగా పేర్చి, బతుకమ్మను తయారు చేస్తారు. బతుకమ్మ చుట్టూ స్త్రీలు పాటలు పాడుతూ, ఆడుతూ, గౌరీదేవిని పూజిస్తారు. **బతుకమ్మ పండుగలో ముఖ్యంగా ప్రకృతి ఆరాధన:** బతుకమ్మ పండుగలో ప్రకృతిలోని సౌందర్యాన్ని, పువ్వులను పూజించడం ప్రధానం. ఆడబిడ్డలు ప్రకృతిలోని వివిధ పువ్వులను సేకరించి, వాటిని అందంగా అమర్చి బతుకమ్మను రూపొందిస్తారు. **స్త్రీల అస్తిత్వం:** ఈ పండుగ స్త్రీల మనోభావాలను, కళలను ఆవిష్కరిస్తుంది. మహిళల సంస్కృతికి, అస్తిత్వానికి బతుకమ్మ అద్దంపడుతుంది. **ఆటపాటలు:** బతుకమ్మ పండుగలో మహిళలు బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ, ఆటపాటలాడతారు. ఇది తెలంగాణ జానపద సంస్కృతికి అద్దం



పడుతుంది. **తొమ్మిది రోజులు:** బతుకమ్మ పండుగను మహాలయ అమావాస్య నుంచి దసరా వరకు తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. **పువ్వులతోనే అలంకరణ:** ఈ తొమ్మిది రోజులూ రకరకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చుతారు. సద్దుల బతుకమ్మ: తొమ్మిదవ రోజున, అంటే సద్దుల బతుకమ్మ రోజున, పండుగ ముగుస్తుంది. ఈ రోజున బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తారు. ఘనమైన బతుకమ్మ స్క్రిప్ట్ అంటే ఏమిటి?ఇది ఒక పండుగను సాంస్కృతికంగా,సామాజికంగావివరించడం.పండుగకుఉన్నప్రావ ఖ్యతను,ఆచారాలనువివరించడం.పండుగలోపాల్గొనేవారిని,వారిసాంస్కృతికవారసత్వాన్నిగౌరవించడం.పండుగకు సంబంధించిన కథలను, పాటలను వివరించడం.బతుకమ్మ పండుగను ఘనంగా జరపడం అంటే, ఈ ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, పువ్వుల పండుగను ఉత్సవంగా జరుపుకోవడమే.

# మాచనపల్లిలో బోరు వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్

**కృతజ్ఞతలు తెలిపిన యాదవ సంఘం నాయకులు**

**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో సుమారు రెండు లక్షల రూపాయల విలువచేసే బోరు వేయించి దానికి మోటర్ కూడా అందిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్. గ్రామంలోని యాదవ కులస్తులు గతంలో బండి సంజయ్ దృష్టికి తమ యాదవ సంఘం భవన నిర్మాణం చేసుకోవడానికి నీటి వసతి లేదని తక్షణమే బోరు మంజూరు చేయగలరని విజ్ఞప్తి చేయగా స్పందించిన సంజయ్ మంగళవారం గ్రామంలో బోరు వేయించారు. గ్రామస్తులు తాము భవిష్యత్తులో నిర్మించుకోబోయే




యాదవ కమ్యూనిటీ హాల్ వద్ద బోర్ వేయించుకున్నారు. ఈ సందర్భంగా యాదవ కుల సంఘ నాయకులు మాట్లాడుతూ, బోరు మోటర్ కావాలని కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ ను అడగగానే స్పందించి మంగళవారం బోరు వేయించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తిరుపతి ఉప సర్పంచ్ దొంతరవేన రమేష్ యాదవ్ తో పాటు యాదవ కులస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐ టి డి ఎస్ గ్రేడ్ వన్ ఆఫీసర్గా

**.పాటీ శ్రేష్ట ఎల్లారెడ్డిపేట మండలం సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన వాటి దేవయ్య శోభ దంపతుల పెద్ద కూతురు పాటి శ్రేష్ట ఐటీడీఎస్ ఎక్స్టెన్షన్ గ్రేడ్ వన్ ఆఫీసర్గా ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి పేరు తీసుకురావడంతో ప్రజలు మండల లోని వివిధ పార్టీ నాయకులు శ్రేష్టను అభినందించారు . ఇప్పటివరకు మున్సిపాలిటీలో గ్రూప్ ఫోర్త్ వాట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తుంది .ప్రభుత్వ వీర్నపల్లి మోడల్ స్కూల్ లో చదివి ఉద్యోగం సాధించినందుకు పలువురు ఆమెను అభినందించారు.

# గ్రూప్ 1 లో సత్తా చాటిన యువకుడికి సత్కారం

**వేములవాడ, సెప్టెంబర్30, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ కు చెందిన వంగ చంద్రశేఖర్



గౌడ్, గంగా భవాని దంపతుల కుమారుడు వంగ విష్ణువర్ధన్ గౌడ్ గ్రూప్.. 1 ఫలితాల్లో సత్తా చాటి సిద్దిపేట జిల్లా అసిస్టెంట్ ఆడిటర్ ఆఫీసర్ గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మంగళవారం రోజున వేములవాడ గౌడ సంఘం పట్టణ శాఖ, రేణుకా మాత గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విష్ణువర్ధన్ గౌడ్ ను అతడి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌరవ చిదుగు గోవర్ధన్ గౌడ్, బుర్ర నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ముష్ణం తిరుపతి గౌడ్, జిల్లా గౌడ సంక్షేమ సంఘం అర్గనైజింగ్ మెంబర్తీగల మల్లికార్జున్ గౌడ్, వికృర్తి లక్ష్మి నారాయణ గౌడ్, గోపా ప్రదానకార్యదర్శి, రేణుక మాతా సంక్షేమ సంఘం అద్యక్షులు బత్తిని ఏల్లయ్యగౌడ్, గోపా పట్టణ అద్యక్ష కార్యదర్శి దూలం సంపత్ గౌడ్, కైర లింగయ్యగౌడ్, బాలసాని తిరుపతి గౌడ్, తిప్పాపూర్ సోసైటీ అద్యక్షులు పులి దేవయ్య గౌడ్, జిల్లా జూడో అద్యక్షులు కరబూజ తిరుపతి గౌడ్, యువ న్యాయవాది తీగల నాగార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నిరసన

**రాంలీలా కార్యక్రమానికి ఆటంకం కల్పించడంపై ఆగ్రహం**

**కరీంనగర్, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని




రాంనగర్ మార్క్ఫెడ్ మైదానంలో దసరా రోజున గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 15 ఏళు గా నిర్వహిస్తున్న రాంలీలా కార్యక్రమాన్ని ఈసారి అనుమతించకపోవడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. మైదానం గేట్కు తాళం వేసి కార్యక్రమాన్ని ఆపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గేట్ ఎదుట ధర్నా చేపట్టి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూ,గత 15 ఏళ్లుగా ఎటువంటి ఆటంకం లేకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. కానీ కాంగ్రెస్ పార్టీ కావాలనే అడ్డుకోవాలని చూస్తోంది. కరీంనగర్లో ఒక్క కార్పొరేటర్ కూడా లేని కాంగ్రెస్, హిందువుల ఆధ్యాత్మిక భావాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోంది" అని విమర్శించారు.మార్క్ఫెడ్ డీఎంకి మంత్రి, సుడా చైర్మన్ ఫోన్ చేసి కార్యక్రమం జరగకుండా ఆదేశించినట్టు ఆరోపించారు. "ఇది పూర్తిగా ప్రైవేట్ ఉత్సవం. దీన్ని నిర్వహించే బాధ్యత గణేష్ ఉత్సవ కమిటీదే. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని అనుమతులు కల్పించాలి. లేనిపక్షంలో ప్రజలే తాళాలు పగులగొట్టి రాంలీలా జరుపుకుంటారు" అని హెచ్చరించారు.వందలాది మంది పోలీసులను మోహరించినా ఈ కార్యక్రమం జరుగుతుందని స్పష్టం చేశారు. కరీంనగర్లో 15 చోట్ల ఉత్సవాలు జరుగుతున్నప్పటికీ రాంనగర్లో మాత్రమే అడ్డుకోవడమేంటని ప్రశ్నించారు. లా అండ్ ఆర్డర్ సమస్య వస్తే బాధ్యత ప్రభుత్వంపైనే ఉంటుందని తెలిపారు.ఈ నిరసనలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపెల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, పార్టీ డివిజన్ అధ్యక్షులు, ఇతర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.